కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
బుధవారం 28 ఆగష్టు 2024    తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



## ఎమ్మెల్సీ కవితపై ఈడీ కేసు అక్రమం

- బీఆర్ఎస్ పార్లమెంటరీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు

3

# పద్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రోత్సాహం వెలకట్టలేనిది

- డీఈఓ సోమశేఖర శర్మ

వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి
విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కావద్దనీ, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే ఉన్నత స్థానానికి చేరుకోగలుగుతారని ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ అన్నారు. మంగళవారం ముదిగొండ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన 6గురు విద్యార్థులకు రూ.70 వేలు చెరుకూరి జనార్దన్ రావు పద్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభ పుష్కరాలు అందజేసిన సందర్భంగా ట్రస్ట్ అధినేత చెరుకూరి జనార్ధన్ రావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ మిగతా 2లో..



## బంగ్లాదేశ్ పరిణామాల విషయములో భారత్ పాఠాలు నేర్వాలి

- ఎమ్మెల్సీ కేవీస్ లక్ష్మణరావు

4



## సోషల్ మీడియా ద్వారా మతోన్మాదాన్ని పెంచుతున్న చర్యలకు వ్యతిరేకంగా పోరాడాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ పిలుపు

3



## సింగరేణిలో మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి

- ఏఐటియూసి, ఐ ఎన్ టియూసి నాటకాలు సాగవు
- లాభాల వాటా ప్రకటించి, 35% చెల్లించాలి
- టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ




5

# పద్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రోత్సాహం వెలకట్టలేనిది

(మొదటిపేజీ తరువాయి..)





శర్మ సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేటి తరం విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడానికి చాలా కష్టాలు ఎదురవుతున్నాయి అన్నారు. ప్రధానంగా సమాజంలో చెడు వ్యసనాలు, విద్యార్థుల తప్పుడు స్నేహాలతో చెడు వ్యసనాలకు దగ్గరవుతున్నారని సమాజానికి ఇది చాలా ప్రమాదం అని డి ఈఓ సోమశేఖర శర్మ అన్నారు. చెరుకూరి జనార్దన్ రావు గారు చేస్తున్న ప్రోత్సాహక ట్రస్ట్ కార్యక్రమాలను డిఇఓ ప్రత్యేకంగా అభినందించారు. సమాజంలో తన స్వార్థం కోసం ఎన్నో అడ్డదారులు తొక్కే మనుషులు ఉన్న నేటి రోజుల్లో సమాజ హితం కోసం గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల లో దాగిన సృజనాత్మకతను వెలికి తీసేందుకు జనార్దన్ రావు గారు ట్రస్ట్ ద్వారా గా అందిస్తున్న సేవలు, ఆర్థిక సహకారాలు వెలకట్టలేనివి అన్నారు. విద్యార్థులు జనార్దన్ రావు గారు తన ట్రస్టు ద్వారా అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉత్తమ పౌరులుగా ఎదగాలని డిఈఓ సోమశేఖర్ శర్మ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విద్యార్థులు జనార్దన్ రావు తమ కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు.

## రుణమాఫీకై వ్యవసాయ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలి



■ రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

**కొత్తగూడెం బ్యూరో, కెరటం న్యూస్:** ప్రభుత్వ నిబంధనలకు లోబడి రుణ మాఫీ కానీ రైతులు తిరిగి తమకున్న అర్హతలతో వ్యవసాయ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పాత ఆర్డీఓ కార్యాలయం ఆవరణలో వున్నా వ్యవసాయశాఖ కార్యాలయాన్ని మంగళవారం కొత్వాల సందర్శించారు. ఈ సందర్భంగా రుణమాఫీ కానీ రైతులు తమ పట్టాదారు పాస్ పుస్తకాన్ని, రైతు కుటుంబ వివరాల కోసం రేషన్ కార్డు లేని వారు తమ ఆధార్ కార్డుల వివరాలు, రెండు లక్షల రూపాయలు అప్పు దాటినా రైతులు ఎక్కువ ఋణం చెల్లిస్తే, వారికి 2 లక్షల రూపాయల రుణమాఫీ వస్తుంద న్నారు. రైతులు ఈ నెల 30 తేదీ వరకు వ్యవసాయశాఖ కార్యాల యంలో రుణమాఫీకై దరఖాస్తు చేసుకోవచ్చని కొత్వాల అన్నారు. రైతులకు సందేహాలమైన వున్నట్లైతే వ్యవసాయ అధికారులకు సంప్రదించవచ్చన్నారు. రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శాంతి, మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, వసుమల్ల సుందర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి లో మదర్ తెరిసా జయంతి సందర్భంగా ఛారిటీ కార్యక్రమాలు



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్ :** మిషనరీస్ ఆఫ్ చారిటీస్ స్థాపించి దీనులకు సేవ చేసిన భారతరత్న మదర్ తెరిసా జయంతి త్రివేణి పాఠశాలలో జరిగాయి ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు తాము తెచ్చిన పళ్ళు , బ్రెడ్ మొదలైన వాటన్నిటిని ఒకచోట చేర్చి ఖమ్మం నగరంలో గల వివిధ అనాధ శరణాలయాలకు వృద్ధాశ్రమాలకు పంపించడం జరిగింది. ఇక్కడ విద్యార్థుల ద్వారా సేకరించబడిన పండ్లు ఇతర ఆహార పదార్థాలను వృద్ధులకు పంపిణీ చేశారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ చెప్పే మాటలు కంటే చేసే పనుల వల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుందని సాయం చేయాలనేటువంటి మాటలతో కాక చేతలలో దానిని చూపించాలని విద్యార్థులు మానవ సేవను అలవాటు చేసుకున్నట్లయితే అది మాధవ సేవ అని అన్నారు. ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు సేవా గుణాన్ని కలిగి ఉండాలని దీనుల పట్ల జాలి దయ కలిగి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వర్ రావు గారు పాఠశాల సిఆర్ఓ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## న్యాయమే గెలిచింది

■ ఎమ్మెల్సీ కవిత కి బెయిల్ మంజూరు పై సంబరాలు..





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** సుప్రీంకోర్టు ధర్మాసనం రాజ్యాంగ విలువలను కాపాడుతూ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ ఇచ్చి న్యాయం పక్షాన నిలిచింది. ఎమ్మెల్సీ కవితమ్మ బెయిల్ పై హర్షిస్తూ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ నందు ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ కవిత గారికి బెయిల్ మంజూరు కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. బాణాసంచా కాల్చి మిఠాయిని పంచిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఆర్.జె.సి కృష్ణ, మైనారిటీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు, తిరుమలాయపాలెం మండల పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న, ఉద్యమకారులు – పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, ఆసిఫ్, టెంకటి సందీప్, మరియు సద్దాం, మాటేటి కిరణ్, సతీష్, మంచా నాయక్ మరియు ఇతర కార్యకర్తలు సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు న్యాయం గెలిచింది.. సుప్రీంకోర్టు ముందు నిలువని అబద్ధాల ప్రచారాలు.. జై బిఆర్ఎస్.. జై కేసీఆర్.. అంటూ నినాదాలు చేశారు.

## ప్రభాకర్ రెడ్డికి మంత్రి పొంగులేటి అభినందనలు



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలంలో బయాలజీ స్కూల్ అసిస్టెంట్ గా పని చేస్తున్న పెసర ప్రభాకర్ రెడ్డి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికవ్వడం పట్ల తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం , సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించారు. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. సమాజానికి, పాఠశాల విద్యార్థులకు ప్రభాకర్ రెడ్డి అందిస్తున్న సేవలను కొనియాడారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం నుంచి ఉత్తమ ఉపాధ్యాయుడు ఎంపికవ్వడం తనకు గర్వకారణమని పేర్కొన్నారు.

# సోషల్ మీడియా ద్వారా మతోన్మాదాన్ని పెంచుతున్న చర్యలకు వ్యతిరేకంగా పోరాడాలి

- **సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ పిలుపు**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ :** దేశంలో మతోన్మాద శక్తులు సోషల్ మీడియాని ఉపయోగించుకొని ప్రజల మధ్య విద్వేషాలు ఒచ్చగొడుతున్నాయని, ప్రజల ఐక్యత కోసం మతోన్మాద చర్యలకు వ్యతిరేకంగా సోషల్ మీడియా వారియర్స్ పనిచేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్ పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్య భవనంలో జరుగుతున్న సిపిఎం సోషల్ మీడియా రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతుల్లో రెండో రోజు ఆయన




కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. సోషల్ మీడియా రాష్ట్ర బాధ్యులు పిట్టల రవి అధ్యక్షతన క్లాసులు జరిగినవి. దేశంలోని మీడియా కొద్ది మంది కార్పొరేట్ల చేతుల్లో బందీగా మారిందని, వాటిని ఉపయోగించు కొని పాలక పార్టీలు అసత్యాలు, అబద్దాలు ప్రచారం చేస్తూ, ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదని అన్నారు. సోషల్ మీడియా సామాన్య ప్రజల చేతుల్లో ఆయుధమని తమ సమస్యలను ఎలుగెత్తి చాటటానికి, అభిప్రాయాలను పంచుకోవ దానికి ప్రజా వేదికగా ఉపయోగపడుతుం దన్నారు. దీన్ని కూడా మతోన్మాద సంస్థలు, విచ్ఛిన్నకర శక్తులు తమ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నాయని, అబద్ధాలు ప్రచారం చేస్తూ, తప్పుడు వార్తలను వ్యాప్తి చేస్తున్నాయని ఆరోపించారు. వాటిని సమర్థవంతంగా తిప్పికొడుతూ ప్రజల గొంతుగా సోషల్ మీడియాను నిలపాలని, ఇందుకు కార్యకర్తలు అకుంఠిత దీక్షతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా రాష్ట్ర బాధ్యులు జగదీష్, వై విక్రం, సుందర్ ,యాటల సోమన్న, శంకర్, నర్సిరెడ్డి, గొడుగు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## యస్.బి.ఐ.టి. లో ఉద్యోగ ప్రణాళికలపై అవగాహానా సదస్సు



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్:** మన భవిష్యత్తు నేడు మనం చేసే చర్యలపై ఆధారపడి ఉంటుందని యస్.బి.ఐ.టి. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలియజేసారు. స్థానిక కళా శాలలో మంగళవారం మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు, వాటి కోసం రచించవలసిన ప్రణాళిక లపై అవగాహనా సదస్సులో కృష్ణ ప్రసంగిస్తూ కళాశాలలో చేరిన మొదటి రోజునుండే విద్యార్థులు తగిన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని, తద్వారా పోటీ ప్రపంచంలో మనుగడ సులభతరమవుతుందని విద్యార్థులకు దిశానిర్దేశం చేసారు. ఈ అవగాహనా సదస్సులో ఒరాకిల్, హెరేడియస్ మరియు వోడ్మేడ్ వంటి అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులను పిలిపిం చి, వారి అనుభవాలను, వారి ప్రణాళికలను విద్యార్థులతో పంచుకోవడం ద్వారా విద్యార్థులకు మార్గనిర్దేశం కలిగించా మని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. లెర్నింగ్ పాత్స్, ఆన్లైన్ ప్లాట్ఫామ్స్, ఓపెన్ సోర్స్ వంటి ఆధునిక వనరుల గురించి విద్యార్థులకు అవగాహన కలిగించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులను వారు సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు శతాబ్ది చక్రబోర్తి, అప్లికేషన్ డెవలపర్, ఒరాకిల్, యాష్ గుప్త, అసోసియేట్ సాఫ్ట్వేర్ ఇంజనీర్-2, హైరాడస్, జయకుమార్ రెడ్డి, సాఫ్ట్వేర్ ఇంజనీర్-2, మాడ్మెడ్ ఇండి యా, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా? జె. రవీంద్రబాబు, డాఎం యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టిఎన్జిఓస్ సభత్వ నమోదు కార్యక్రమం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి :** టి ఎన్ జి ఓస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా కల్లూరు డివిజన్ యూనిట్ లో గల వివిధ శాఖల ఉద్యోగులను కలవడం జరిగినది. దానిలో భాగంగా కల్లూరు యూనిట్ ప్రెసిడెంట్ కొత్త పెద్ద పుల్లయ్య ఆధ్వర్యంలో తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంసిబ్బందికి, వ్యవసాయ విస్తరణాధికారి కార్యాలయ సిబ్బందికి మరియు సత్తుపల్లి డివిజన్ కల్లూరు ఇరిగేషన్ సర్కిల్ సూపరిం టెండెంట్ పి నరేంద్ర ఆధ్వర్యంలో వారి సిబ్బందికి, సత్తుపల్లి ఇరిగేషన్ డివిజన్ స్టాఫ్ కు మరియు ఆడిట్ డిపార్ట్మెంట్ ఆరగ అండ్ బీ డిపార్ట్మెంట్ ఉద్యోగులకు అదేవిధంగా సత్తుపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి



సిబ్బందికి, కల్లూరు సేహెచ్ సీ ఆరోగ్య సిబ్బందికి వైరా యూనిట్ లోని పురపాలక సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శులకు, ఖజానా కార్యాలయ సిబ్బందికి, వైరా PHC హెల్త్ సూపర్వైజర్ లకు, పారామెడికల్ సిబ్బందికి టీఎన్జీవోస్ ఖమ్మం జిల్లా కోకన్వీనర్ కొణిదెన శ్రీనివాస్ రావు గారు సభ్యతం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అడహాక్ కమిటీ సభ్యులు జడ్ ఎస్ జైపాల్, దుర్గా ప్రసాద్, ఆయుష్ ప్రకాష్, పెద్దినేని రాధాకృష్ణ, రంగారావు, పూసపాటి శ్రీనివాస్, ఎర్రా రమేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కో కన్వీనర్ కొణిదెన శ్రీనివాస్ గారు మాట్లాడుతూ జిల్లాలో అర్హత ఉన్న ప్రతీ ఉద్యోగికీ సభ్యత్వం అందజేయనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న మిగతా తాలుకా యూనిట్లు, ఖమ్మం టౌన్, కమిటీల లో సైతం తమ సభ్యత్వాలు త్వరితగతిన పూర్తిచేసేందుకు కృషిచేస్తున్నట్లు అయన పేర్కొన్నారు.

## RTC JAC ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం: మధిర డిపో JAC



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:**ఆర్టీసీ రాష్ట్ర జేఏసీలో పిలుపు లో భాగంగా మధిర డిపో వద్ద మంగళవారం నాడు నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి తిమ్మినేని రామారావు ఆర్టీసీ కార్మికులకు రావలసిన 2013 పిఆర్సి బాండు డబ్బులు అందరికి ఇవ్వాలని ట్రేడ్ యూనియన్ ను పునరుద్ధించాలని ప్రభుత్వ ఉద్యోగులతో సమాన వేతన సవరణ చేయాలని ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని కొత్త బస్సులు కొనుగోలు చేయాలని చనిపోయిన ఉద్యోగుల పిల్లలకు రెగ్యులర్ ప్రాతిపదికన నియామకాలు చేపట్టాలని ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ సిబ్బందిపై కొంతమంది ఆకతాయిలు దాడులు చేయుట నివారించాల న్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అరుణకు మారి రాష్ట్ర సహాయ కార్యదర్శి రామచంద్రరావు మదిరి డిపో ఎంప్లాయిస్ యూనియన్ డిపో సెక్రటరీ ఎస్.కె నాగుల్ మీరా, రహీం గోపాలరావు, జేవికే రావు కార్మికులు నిరసన కార్యక్రమం లో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితపై ఈడీ కేసు అక్రమం

- **బీఆర్ఎస్ పార్లమెంటరీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు**

**న్యూ ఢిల్లీ బ్యూరో, కెరటం న్యూస్:** ఢిల్లీ లిక్కర్ పాలసీతో ఏ మాత్రం సంబంధం లేకున్నా తమ పార్టీ ఎమ్మెల్సీ,మాజీ కల్వకుంట్ల కవితపై ఈడీ అక్రమంగా కేసు బనాయించి 168 రోజులు అన్యాయంగా జైల్లో వేయించడం తీవ్ర బాధాకరమని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.లిక్కర్ పాలసీతో ఆమెకు ఎటువంటి ప్రమేయం లేదని,ఇందుకు సంబంధించి ఆమె వద్ద నుంచి ఎలాంటి పత్రాలు, ఆధారాలు లభించలేదని,కేసులో దమ్ము



లేదని అన్యాయంగా, అక్రమంగా బనాయిం చారని తాము మొదటి నుంచి కూడా చెబుతున్న విషయాన్ని ఎంపీ రవిచంద్ర ప్రస్తావించారు.కవితకు బెయిల్ మంజూరైన సందర్భంగా మంగళవారం ఎంపీ వద్దిరాజు సుప్రీంకోర్టు వద్ద మీడియాతో మాట్లాడారు. సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో బెయిల్ మంజూరు చేసి ఊరట కల్పించడం సంతోషకరమన్నారు. ప్రజాప్రతినిధిగా ఉన్న కవితను ఇతర సామాన్య ఖైదీల మాదిరిగా చూడడం పట్ల న్యాయస్థానం కూడా తప్పుబట్టిందన్నారు.ఈ కేసులో కవిత కడిగిన ముత్యం మాదిరిగా బయటకు వస్తారని ఆయన స్పష్టం చేశారు.కవితకు బెయిల్ మంజూరు కావడం పట్ల తెలంగాణ ప్రజలు, మహిళామణులు, పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నా రు. ఇందుకు మొదటి సహకరించిన న్యాయవాదులు, ప్రెస్ అండ్ మీడియా, పార్టీ ప్రముఖులకు ఎంపీ వద్దిరాజు ధన్యవాదాలు తెలిపారు.

# బంగ్లాదేశ్ పరిణామాల విషయములో భారత్ పాఠాలు నేర్వాలి

■ **ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు**

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల వేదిక జిల్లా కమిటీ మరియు చైతన్య వేదిక ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ పరిణామాలు – భారతదేశంపై దాని ప్రభావం అనే అంశంపై ఖమ్మంమంచికంటి హాల్ లో మంగళ వారం నాడు జరిగిన సెమినార్ లో ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్సీ శ్రీ కే ఎస్ లక్ష్మణరావు గారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. వేదిక జిల్లా అధ్యక్షులు ఎం సుబ్బారావు అధ్యక్షత వహించారు. తొలుత వేదిక బాధ్యులు బుయ్య రాజేశ్వర రావు వక్తలను వేదిక పైకి ఆహ్వానించారు.

MLC లక్ష్మణ రావు గారు తన ఉపన్యాసం లో బంగ్లాదేశ్ పరిణామాల ప్రభావాన్ని సవివరంగా విశదీకరించారు. బ్రిటిష్ వారి విభజించు పాలించు వ్యూహం లో భాగంగా 1905 లో బెంగాల్ ప్రాంతాన్ని రెండు భాగాలుగా విభజించింది. తర్వాత 1947 లో తూర్పు పశ్చిమ పాకిస్తాన్ లుగా ఏర్పడింది. 1971లో విముక్తి పోరాటం లో భాగంగా షేక్ ముజబూర్ రెహమాన్ అధ్యక్షతన బంగ్లాదేశ్ ఏర్పడింది. తర్వాత వివిధ నియంతల పరిపాలన సాగింది. బాంగ్లాదేశ్ రాజకీయాలలో సైన్యం జోక్యం వుంది. ప్రజాస్వామ్యం పరిధి విల్లాలంటే ప్రజల భాగస్వామ్యం అవసరం. ఏ మతం కూడా ప్రజలను కలిపి ఉంచదు అనే విషయము గుర్తుంచు కోవాలని అన్నారు. పౌర సమాజం శక్తివంతంగా వున్న దేశం



లోనే ప్రజాస్వామ్యం స్థిరంగా వుంది. దానికి భారతదేశం ఒక ఉదాహరణ. జాతీయోద్యమం స్ఫూర్తి, శక్తివంతమైన పౌర సమాజం, సుధృఢమైన రాజ్యాంగం, సైనిక జోక్యం లేకపోవటం వంటి కారణాల వల్ల భారత దేశం ఒక స్థిరమైన ప్రజాస్వామ్యంగా విలసిల్లుతోంది. బాంగ్లాదేశ్ లో ఘర్షణ లకు ప్రధానంగా నాలుగు కారణాలు: 1. స్వతంత్ర పోరాట వీరుల కుటుంబాలకు విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్లు, 2. పెరిగిన నిరుద్యోగం 3. విపరీతమైన ద్రవ్యోల్బణం 4. షేక్ హసీనా ప్రభుత్వం ప్రజా ఉద్యమాల అణచివేత, నిరసన కారులపై ఊచకోత, ఎన్నికలలో ఏక పక్ష విజయం. షేక్ హసీనా నియంతృత్వ వైఖరి వల్ల విసిగి పోయి అది ప్రజల తిరుగుబాటు కు దారి తీసింది. భారత దేశంతో బంగ్లాదేశ్ కు బలీయమైన వాణిజ్య బంధం వుంది. రెండు దేశాల మధ్య నదీ జలాల ఒప్పందం వుంది. కొన్ని వివాదాలు వున్నాయి. బంగ్లా దేశ్ లో నెమ్మదిగా పెరుగుతున్న ఇస్లామిక్ చాందస వాదం భారత్ కు ప్రమాదం. భారత్ పై క్రమ క్రమంగా వ్యతిరేకత పెరుగుతున్నది. దీనికి



భారత్‌లో తీసుకుంటున్న చర్యలు ఇందుకు దోహదం చేస్తున్నాయి. మత ప్రాతిపదిక గా సి ఎ ఎ చట్టం తీసుకురావటం ప్రత్యక్షంగా బంగ్లాదేశ్ వాదులకు మింగుడు పడని విషయం. ఆర్టికల్ 370 రద్దు వంటి చర్యలు బంగ్లాదేశ్ ప్రజల్లో వ్యతిరేకతకు దారితీస్తోం ది. ప్రభుత్వాల నియంతృత్వ విధానాలు ప్రజల తిరుగుబాటు కు దారితీస్తాయి. ప్రజల నిరసనలను ప్రభుత్వాలు గౌరవిం చాలి. అణచివేత వైఖరులు ప్రజల అసంతృప్తి కి అశాంతికి దారితీస్తాయి అందుకని ప్రభుత్వాలు ప్రజల గళానికి విలువ నివ్వాలి. వారి మనోభిప్రాయాలు గౌరవించాలి. ప్రజల కు ప్రభుత్వాలు విధేయంగా వుండాలి. అందువల్ల బంగ్లాదేశ్ పరిణామాల విషయము లో భారత్ పాఠాలు నేర్చుకోవాలని ఆయన ఉద్బోధించారు. ఈ కార్యక్రమానికి బోడపట్ల రవీంద్ర వందన సమర్పణ చేశారు.

## గోవిందాపురం ఏ గ్రామ ప్రజల అవస్థలు

**బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి:** గత మూడు రోజులుగా రైల్వే గేటు బందు చేసి రవాణా సౌకర్యము లేకుండా ప్రజలను అవస్థ పెడుతున్నారు. గోవిందాపురం ఎ గ్రామ ప్రజలు ఎటైనా వెళ్లాలంటే ఆ మార్గం తప్ప వేరే మార్గం లేదు. ప్రస్తుతం రైతులు దమ్ములు చేసి వరి పొలాలు నాటులు వేస్తున్నారు. కూలీల



ఆటోలు వెళ్లక మూడు రోజులుగా వరి పొలాల నాట్లు బందు చేసినారు. అదేవిధంగా గ్రామంలో జ్వరాలు ఉండటంతో ఆసుపత్రికి వెళ్లాలన్న ఇబ్బంది పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ఏదైనా అత్యవసర ఆరోగ్య సమస్య తలెత్తితే దీనికి ఎవరు బాధ్యత వహిస్తారు. రెవెన్యూ వారు పర్మిషన్ ఇచ్చినారు అని రైల్వే వారు చెబుతున్నారు. ప్రత్యామ్నాయ మార్గం చూపకుండా గ్రామానికి ప్రధాన రహదారి మూసివేయచ్చని ఈ ప్రజాప్రయోజన చట్టంలో ఉందో అధికారులు చెప్పాల. జనావాసాలకు దూరంగా ఉన్న మార్గంలో ఏ విధంగానైనా చేసుకోవచ్చు కానీ గ్రామానికి నడిబొడ్డిలో ఉన్న రహదారిని మూసివేయటం ఎంతవరకు సమంజసం. ఈ విషయాన్ని కలెక్టర్ గారు దృష్టికి ఆర్డిఓ గారు దృష్టికి ఎంపీ గారి దృష్టికి డిప్యూటీ సీఎం గారి దృష్టికి మిగిలిన మంత్రుల దృష్టికి తీసుకు వెళ్ళటానికి గ్రామ ప్రజలు సన్నద్ధమవుతున్నారు. గ్రామ ప్రజలకు న్యాయం జరగకపోతే రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలను గోవిందాపురం ఏ గ్రామ ప్రజలు బహిష్కరించడానికి సిద్ధంగా ఉన్నారు. ఇది గోవిందాపురం ఏ గ్రామ ప్రజల ఆవేదన.

# రాజ్యాంగ విలువలు కాపాడిన సుప్రీం కోర్టు

■ **ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ హర్షం**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు పై హర్షం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. సుప్రీం కోర్టు ధర్మాసనం రాజ్యాంగ విలువలను కాపాడుతూ ఎమ్మెల్సీ కవిత కు బెయిల్ ఇచ్చి న్యాయం పక్షాన నిలిచిందని తాతా మధుసూదన్ తెలిపారు.. అక్రమ మద్యం కేసులో సుప్రీంకోర్టు ఎమ్మెల్సీ శ్రీమతి కల్వకుంట్ల కవితకు బెయిల్ ను మంజూరు చేయటాన్ని బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా స్వాగతిస్తుందని అన్నారు. కవిత కు బెయిల్ బీ ఆర్ ఎస్ తో పాటు తెలంగాణ వాదులకు ఊరట నిచ్చే వార్త అని అన్నారు. లిక్కర్ పాలసీ కేసు అక్రమంగా పెట్టిన కేసు …ఇందులో ఎలాంటి నిజాలు లేవని మొదట్నుంచి మేము చెబుతూ వచ్చామనీ, అన్నారు. కవిత కు బెయిల్ బీఆర్ఎస్ సాధించిన నైతిక విజయమని అన్నారు. సుప్రీంకోర్టు కవిత బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా చేసిన వ్యాఖ్యలు ఈడీ,



సిబిఐ లకు చెంప పెట్టు లాంటివని అన్నారు. దర్యాప్తు సంస్థల కక్ష సాధింపు చర్యలను సుప్రీం కోర్టు తీవ్రంగా తప్పు బట్టింది. పాలక పక్షం రాజకీయ ప్రత్యర్థులను వేధిస్తున్న ఈడీ ,సీబీఐ ల తీరు పై దేశ వ్యాప్త చర్చ జరగాలని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. ఎమ్మెల్సీ కవిత కు బెయిల్ మంజూరు పై కాంగ్రెస్ మరియు బిజెపి నేతలు మతి భ్రమించి మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ కు వస్తున్న ప్రజాదరణను జీర్ణించుకోలేకే కాంగ్రెస్ మరియు బిజెపి నేతలు తలా తోక లేకుండా మాట్లాడుతున్నారు. సుప్రీం ఆదేశాలను తప్పు బట్టేలా మాట్లాడుతున్న నేతలది కోర్టు ధిక్కారణ నేరం కిందకే వస్తుంది.. కాంగ్రెస్, బిజెపి నేతలు పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలని కోరారు.

# విజృంభిస్తున్న విష జ్వరాలు లాంటివి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా విజృంభిస్తున్న విష జ్వరాలు నివారణకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు కొండబోయి న నాగేశ్వరరావు ప్రభుత్వ డిమాండ్ చేశారు తెలంగాణ వ్యవసా కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు డెంగు.మలేరియా.టైఫాయిడ్.చికెన్ గున్యాలాంటి విష జ్వరాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వ హాస్పిటల్లో డాక్టర్ల సంఖ్య లేక మందులను కొరత తో పాటు బెడ్లు సరిపడలేక వైద్యం అందించలేకపోతున్నారని అప్పులు చేసి ప్రైవేట్ ఆస్పటల్ ఆశ్రయించాల్సి వస్తుందని తక్షణం ప్రభుత్వ ఆస్పటల్ డాక్టర్ పోస్టులను భర్తీ చేసి మందులు కొరత నివారించి బెడ్ల సంఖ్యను పెంచాలని పల్లె, పట్టణ దావకానలో డాక్టర్ల నియమించి మొబైల్ వాహనాల ద్వారా గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు జ్వరాల కారణంగా




మరణాల సంఖ్య పెరుగుతుందని నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరారు హాస్పటల్లో వైద్య సేవలు సౌకర్యాలపై వైద్యశాఖ అధికారుల పర్యవేక్షణ దృష్టి లేదన్నారు ఇప్పటికైనా స్పందించి నివారణకు చర్యలు చేపట్టాలని లేని ఎడల ఆందోళన ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు వ్యవసాయ కార్మిక సంఘం చేపట్టిన ఈ ధర్నా కార్యక్రమంలో తేలపోలు రాధాకృష్ణ.వడ్లమూడి నాగేశ్వరరావు.ప్రతాపనేని వెంకటేశ్వర్లు.బంధం రాజ్యం.కరపటి అరుణ. గాయం తిరుపతిరావు. గన్యా నాయక్.గుమ్మ నరసింహారావు.ఇరుగు రంగ.ఎస్ వెంకట్.చిరంజీవి. యాదగిరి.వెంకన్న తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

# సింగరేణిలో మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి

- ఏఐటియూసి, ఐ ఎన్ టియూసి నాటకాలు సాగవు
- లాభాల వాటా ప్రకటించి, 35% చెల్లించాలి
- టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ




**కొత్తగూడెం, ఆగష్టు27(కెరటం ప్రతినిధి):** సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘాన్ని ఎన్నుకోవడానికి రూపొందించిన నిబంధనావళి ప్రకారం మళ్లీ ఎన్నికలను నిర్వహించాల్సిందే నని టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మిరియాల రాజిరెడ్డి, సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం భూపాలపల్లిలో జరిగిన జరిగిన కార్మిక సంఘం కేంద్ర కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికలు జరిగిన 45 రోజుల లోగా గెలిచిన సంఘానికి అధికారిక గుర్తింపు పత్రం జారీ చేయాలని, లేనియెడల గతంలో గెలిచిన సంఘంతోనేసంప్రదింపులు జరపాల ని ఆయన వెల్లడించారు. సింగరేణి లో గెలిచిన కార్మిక సంఘాల పేరిట ఏఐటి యుసి, ఐఎన్టియుసి జోరుగా పైరవీలకు పాల్పడుతున్నాయ ని ఆయన ఆరోపించారు. కార్మిక సమస్యలను యాజమాన్యం వద్ద లేవనెత్తి,వాటిని పరిష్కరించ డానికి ముందు కు రావడం లేదని,ఇందుకు గుర్తింపు పత్రం ఇవ్వలేదని సాకును చూపటం శోచనీయమని అన్నారు. అధికారాన్ని అనుభ విస్తూ సింగరేణి కార్మికులను, చట్టాన్ని ఏఐటియుసి, ఐఎన్టియుసి సంఘాలు మోసం చేస్తున్నాయని ఆరోపించారు. సింగరేణి కార్మికులు తమ రక్తం చిందించి సాధించిన వార్షిక లాభాలను తక్షణమే ప్రకటించాలని, 35శాతం లాభాల వాటాను కార్మికులకు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.విద్య, వైద్యం రక్షణ చర్యల ను మెరుగుపరచడంలో యాజమాన్యం ఘోరంగా విఫలమైందని ఆయన ఆరోపించా రు. సిబిఎస్ఈ సిలబస్ ప్రవేశపెడుతున్నామ ని జోరుగా ప్రచారం చేసి ఆచరణలో దాని ఊసే లేదని ఎద్దేవా చేశారు. సింగరేణి ఏరియా హాస్పిటల్ లో క్యాత్ లాబ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని ప్రచారం చేశారు. క్యాత్ ల్యాబ్ పనులు వేగంగా కొనసాగడం లేదని పేర్కొన్నారు. సింగరేణి దావఖానాలు సమస్యలకు నిలయంగా మారాయని పేర్కొన్నారు. కనీసం రోగులకు సెలైన్ బాటిల్ ఎక్కించడానికి అవసరమైన స్టాండ్లు కూడా లేవని ఆయన ఆవేదన చెందారు. భూపాల్ పల్లి ఆసుపత్రిలో సిటీ స్కాన్, ఎం ఆర్ ఐ, డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈపి ఆపరేటర్ల ప్రమోషన్లను తక్షణమే పాత డేట్తో ఇవ్వాలని, ప్రమోషన్లలో జరిగిన అన్యాయాలను సరిచేయాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరే ణి యాజమాన్యం ఏర్పాటుచేసిన గ్రీవెన్స్ విభాగాలను పకడ్బందీగా నిర్వహించాల ని కోరారు. కార్మికులు చేసిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, ఖచ్చితమైన సమాధానం ఇవ్వాలని అన్నారు. ఇటీవల కాలంలో గని ప్రమాదాలు పెరిగిపోయాయని ఆయన ఆందో ళన వ్యక్తం చేశారు. ప్రమాదాల నివారణకు శాస్త్రీయ అధ్యయనం జరపాలని, రక్షణ విభాగాన్ని పటిష్టపరచాలని, శిక్షణ తరగతులు విస్తృతంగా నిర్వహించాలని, ప్రమాదాల నివారణకు సీనియర్ కార్మికులు, కార్మిక నాయకులతో కూడిన బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగా ణ బొగ్గు గని కార్మిక సంఘం బలోపేతానికి తీసుకోవలసిన చర్యలు, అవలంబించాల్సిన వ్యూహంపై సమావేశం కీలకమైన నిర్ణయాలను తీసుకున్నదని ఆయన వివరించారు. కార్మిక సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటాలు చేయాలని, కలిసి వచ్చే సంఘాలను కలుపుకుని ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. కార్మిక సంఘం దైనదిన కార్యకలా పాల నిర్వహణకు ఆర్థికంగా సహాయ సహకా రాలు అందించాలని ఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి కే సురేందర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రామమూర్తి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమరయ్య ఉపాధ్యక్షులు ఎన్.సదానం దం, జే. రవీందర్, పూసల వీరభద్రం, బడికల సంపత్ కుమార్, సిహెచ్ ప్రభాకర్ రెడ్డి, డి.మంగీలాల్, 11 డివిజన్ల ఉపాధ్యక్షులు బడితల సమ్మయ్య, మల్రాజు శ్రీనివాసరావు, మేడిపల్లి సంపత్ కుమార్, పిట్టం లక్ష్మణ్, వడ్డేపల్లి శంకర్, ఐలి శ్రీనివాస్, నాగెల్లి సాంబయ్య, నాగెల్లి వెంకటేశ్వర్లు, జాఫర్ హుస్సేన్, గడప రాజయ్య, తుమ్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముసలి మడుగులో ఘనంగా గోల్కొండ ముత్యాలమ్మ పండుగ



**కెరటం న్యూస్ ప్రతినిధి దుమ్ముగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం ముసలిమడుగు (పర్ణశాల క్రాస్ రోడ్ ) గ్రామంలో గోల్కొండ ముత్యాలమ్మ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పూర్వీకుల నుండి అనాదిగా వస్తున్న ఈ పండుగను ఆదివాసి గిరిజన సంస్కృతి సాంప్ర దాయాలతో ఈ గ్రామస్తులు నిర్వహిస్తున్నారు.శ్రావణ మాసంలో జరుపుకునే ఈ పండుగ సందర్భంగా మంగళవా రం క్రాస్ రోడ్లో ఘనంగా మేళతాళాలతో ప్రతి ఇంటి నుండి ప్రత్యేకంగా అలంకరించబడి బోనాలను మహిళలు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారి దగ్గరికి ఊరేగింపుగా వెళ్లి పూజలు నిర్వహించారు. గ్రామస్తులను అమ్మవారు చల్లగా చూడాలని, అన్ని విధాలా కలిసి రావాలని ఈ సందర్భంగా అమ్మవారిని గ్రామస్తులు వేడుకున్నారు. అనం తరం తాము మొక్కిన మొక్కులను చెల్లించుకున్నారు గ్రామ మహిళలు అమ్మవారికి చీర జాకెట్ గాజులు సమర్పించి పసుపు నీళ్లతో అభిషేకం చేసి అమ్మవారిని పూలతో అలంకరించి వారు తెచ్చిన బోనాలను అమ్మవారికి సమర్పి ంచారు. ఈ పండుగ కార్యక్రమంలో పూజారి సకినం శ్రీను, గ్రామ పెద్దలు సకినం కృష్ణమూర్తి, నక్క కృష్ణ, సకినం సత్యం, పాంద్ర రామారావు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## గృహలక్ష్మి ద్వారా బుడగ జంగాలకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలి..

- సిపిఎం అధ్వర్యంలో తహాశీల్దారు ఎదుట భారీ ధర్నా




**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:**వృత్తి రీత్యా అనేక ప్రాంతాలలో తిరుగుతూ సంచారం జీవితం గడుపుతూ కుటుంబాలను పోషించుకుంటున్న బేడ బుడగ జంగాల కు గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గార్ల మండలంలోని బేడ బుడగ జంగాల కుటుంబాలకు చెందిన ప్రజల సమస్యలను పరిష్కరించాలని సిపిఎం అధ్వర్యంలో గురువారం తహాశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా అందోళన నిర్వహించారు. డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని తహాశీల్దారు రవీందర్కు అందించారు. ముందుగా సిపియం కార్యాలయం నుండి పట్టణ పురవీధుల నుండి తహాశీల్దారు కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా, మండల నాయకులు భూక్యా హరి నాయక్, గడ్డిపాటి రాజారావు, వి.పి.వెంకటేశ్వర్లు, జి.వీరభద్రం, కుల పెద్దలు ఆర్.సాయిరాం,వీరన్న,లింగరాజు,చిరంజీవి, లక్ష్మయ్య, కొండయ్య,కోటయ్య,రాము,వెంకటేశ్వర్లు, శ్రీను,సమ్మయ్య తదితరులు ఉన్నారు...

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి స్థల పరిశీలన



**మధిర కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర నియోజకవర్గం కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన నిర్మాణానికి గాను నిర్దేశించిన స్థలాన్ని మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పరిశీలించారు. సుమారు 5 ఎకరాల స్థలంలో ఈ భవనాన్ని నిర్మించడానికి గాను మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు ఇచ్చిన ఆదేశాల మేరకు ఇప్పటికే ఆర్కిటెక్చర్ భవన నమూనా కు సంబంధించి భూ పరిశీలన చేశారు. ప్రస్తుతం చారిత్రాత్మక నేపథ్యం కలిగిన మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల ల మధ్యలో ఉన్న స్థలాన్ని ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి ప్రతిపాదించడం జరగగా, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధునీకరణ పనులకు కూడా డిప్యూటీ సీఎం నిధులు కేటాయించడంతో మధిర పట్టణం ఉన్నత విద్య కేంద్రంగా బాసిల్లేందుకు మార్గం ఏర్పడనుంది. దీనితోపాటు నియోజకవర్గ కేంద్రంలో జేఎన్టీయూ పరిధిలో ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణానికి కూడా ఆయన సమాలోచనలు చేస్తున్నట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, డిప్యూటీ సీఎం పిఏ కృష్ణ సాగరపు రాజేష్, ఇతర రవిని సిబ్బంది ఉన్నారు.

## గార్ల మండలం మాజీ వైస్ ఎంపీపీ కట్టేబోయిన శ్రీనివాస్కు ఘన సన్మానం



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:**మద్దివంచ రాంపురం ఎంపీటీసీ గా మరియు గార్ల మండల వైస్ ఎంపీపిగా 5సంవత్సారాలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం మండలంలో తన గళాన్ని వినిపించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పని చేసి నేడు పదవీవిరమణ పొందిన కట్టెభోయిన శ్రీనివాస్ కి మద్దివంచ గ్రామ పంచాయితీ తరుపున ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కట్టెభోయిన శ్రీని వాస్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో 5 సంవత్స రాలు అవకాశం ఇచ్చిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియ జేశారు.నిత్యం ప్రజలకి అందుబాటులో ఉంటానని తెలియజేశారు.